# షాక్ ట్రీట్‌మెంట్ ఈ వారం శృంగారకథ

"ఏవిటీ! ఆ అరుంధతీదేవి గారి దగ్గరికి ఇంటర్వ్యూకెడతవా!"

"ఔను! దానికెందుకింత ఆశ్చర్యం! ఆ వెధవ పోజు మార్చు!"

"అదికాదురా! ఆవిడ గురించి నీకు సరిగ్గా తెలిసినట్టు లేదు. తెలిస్తే పేపర్లో ప్రకటన చూడగానే ఇలా పరుగెట్టడానికి ప్రయత్నం చేసుండవ్!"

"అంటే...?"

"చూడు కృష్ణా! ఆవిడ ఏం చేసినా చాలా ప్లాన్డ్‌గా చేస్తుందని నువ్వు తెలిసికుంటే మంచిది. అరుంధతీదేవి గారికి ఒక అనాథ స్త్రీ సంరక్షణాలయం వుంది. దానిలో వున్న ఉద్యోగాలకి ఆవిడ ఎప్పుడూ ఆడవాళ్ళనే సెలక్ట్ చేసుకుని నియమిస్తుండేది. కొన్నాళ్ళ క్రితం మగవాళ్ళకి మాత్రం ఎందుకు అవకాశం ఇవ్వరూ అంటూ కొందరు నిరుద్యోగ యువకులు నిలదీసార్ట! అప్పట్నుంచీ వీళ్ళ పోరుపడలేక ప్రతి ఇంటర్వ్యూకి ఒకళ్ళనో, ఇద్దర్నో మగవాళ్ళని పిలడం, వాళ్ళకి క్యారెక్టర్ టెస్టంటూ ఒక వారం రోజులు వేపుకు తినడం చేస్తూంటుంది. అఫ్‌కోర్స్ ఆ టెస్ట్‌లో ఇంతవరకూ వెళ్ళిన మగవాళ్ళంతా ఓడి చచ్చారనుకో! నిజం చెప్పాలంటే అందులో నేనూ ఒకణ్ణిరా! అందుకేరా బాబూ! ఆ మహాతల్లి దగ్గరకి వెళ్ళను. మట్టిలోంచి మాని తియ్యగలం గాని, ఆవిడ దగ్గర ఉద్యోగం మాత్రం సంపాదించలేం! అర్థమయిందా!"

"బాగా అర్థమయింది!"

"అయితే వెళ్ళటల్లేదన్నమాటేగా!?"

"కాదు!"

"మరి!?"

"అక్కడికి వెళ్ళదల్చుకున్నాను. వెళ్ళి తీరతాను!"

"నీ ఖర్మ! తగులడు!"

★★ ★★ ★★ ★★

నాలుగు రోజులు గడిచాయి. ఆరోజే ఇంటర్వ్యూ! కృష్ణారావు నీటుగా తయారయి బయల్దేరాడు.

"వెధవ! ఈ నాలుగు రోజుల్లో నీరసంగా తయారయాడు! బెంగ కాబోలు!" అనుకున్నాడు కృష్ణారావు స్నేహితుడు రామ్మూర్తి.

## ద్వివేది ఉమామహేశ్వరరావు

తనెంత చెప్పినా వినిపించుకోని కృష్ణారావు మీద కొంచెం కోపం కూడా వచ్చింది అతనికి!

ఆ భవంతి ముందుకి వెళ్ళి మెల్లిగా గేటు తెరచి లోనికి నడిచాడు కృష్ణారావు. సుత్తి మెత్తని చెయ్యి సున్నితంగా భుజం మీద పడితే వెనక్కి చూసాడు. అప్సరలాంటి అందం! చూపు తిప్పనివ్వని అంగాంగ సౌందర్యం! కవ్వించే కళ్ళు! చిగురాకు పెదవులు! సంపంగి నాసిక!

"ఇంటర్వ్యూ కొచ్చారా!" నవ్వుతూ పలకరించింది.

ఔనన్నట్టు తలూపాడు.

"రండి! లోపలకి తీసుకెడతాను" భుజం మీంచి చెయ్యి తీసి, అతని చేతిని పట్టుకుంది. అలాగే మంత్ర ముగ్ధునిలా ముందుకు అనుసరించాడు. లోపల ఖరీదైన హాలు, ఖరీదైనా అలంకరణలు, ఎదురుగా అఫీషియల్ హోదాలో కూర్చుని వుంది ఒక స్త్రీ మూర్తి! బహుశా ఆవిడేనేమో అరుంధతీదేవి గారు!

"నమస్కారం మేడం! ఈయన ఇంటర్వ్యూ కొచ్చారు!"

"ఐసీ! కూర్చుండి!"

"నమస్కారమండీ! నాపేరు కృష్ణారావు. పేపర్లో..."

"ఓకే! ఓకే! కూర్చుండి ముందు!"

కృష్ణారావు కూర్చున్నాడు.

"రాణీ! ఆయనకి కూల్ డ్రింక్ పట్రా!"

"అబ్బే! వద్దండీ!"

"ఫరవాలేదు. తీసుకోండి!"

ఆ అమ్మాయి పేరు రాణి అన్నమాట! డ్రింక్ గ్లాస్ చేతికిస్తుంటే ఆ వేళ్ళ స్పర్శ, ఆ చూపులతూపులు, తట్టుకోడం కొంచెం కష్టమయింది. తమాయించుకున్నాడు. అరుంధతీదేవి తననే గమనిస్తోంది. తన సర్టిఫికెట్లున్న ఫైలు ఆవిడకందించాడు. పరిశీలిస్తోందావిడా ఓ కంట సర్టిఫికెట్లనీ! ఓ కంట కృష్ణారావునీ! అరగంట గడిచింది. ఆవిడ అడిగిన ప్రశ్నలన్నింటికీ ఓపిగ్గా సమాధానం చెప్పాడు.

"ఓకే కృష్ణారావు గారూ! మీకు ఇంటర్వ్యూలో కొంత భాగం పూర్తయ్యింది. ఇకపోతే ఒక వారం గడిచాక మీకు మిగిలిన ఇంటర్వ్యూ పూర్తి చేస్తాను."

"అయితే ఒక వారం పోయాక రమ్మంటారా మేడం!"

"నోనో! మీరు ఎక్కడికీ వెళ్ళనవసరం లేదు. ఇక్కడే, మా ఇంట్లోనే వుండాలి. ఇది ఒక కండిషన్!"

"అలాగే మేడం! నా రూమ్‌కెళ్ళి నా సామాన్లవీ..."

"మీకిక్కడ సమస్తం సమకూర్చే బాధ్యత మాది! రూమ్‌కెళ్ళాల్సిన పనిలేదు. రాణి మీకు కోపరేట్ చేస్తుంది. ఓకే!"

"అలాగే మేడం! కృతజ్ఞుణ్ణి!"

"రాణీ! ఈయనకి రూమ్ చూపించు! కావలసిన ఏర్పాట్లన్నీ నువ్వే చూసుకోవాలి!"

"అలాగే మేడం!" రాణి అర్థమయిందన్నట్లు చూసింది ఆవిడకేసి

అరుంధతీదేవి చకచక నడిచి కారులో కూర్చుంది. కారు గేటు దాటింది.

"రండి! మీగది చూపిస్తాను."

"నేను వడుస్తాను పదండి! చెయ్యి పట్టుకోనక్కర్లేదు."

రాణి చురుగ్గా చూసింది కృష్ణారావుకేసి! గదిలోకి నడిచారు. లోపలికి రాగానే తలుపులు మూసింది రాణి!

"తలుపులెందుకు మూస్తున్నారు!"

"మిమ్మల్ని రేప్ చేద్దామని... అహ్హహ్హ... లేకపోతే ఏవిటండీ మీరు మరినూ! ఇవి జమీందారీ పద్ధతి. మామూలు మనుషుల్లాం తలుపులు తెరిచి వుంచుకోరు! అదిగాక... తలుపులు మూసేసామని లోపల ఏం జరుపుకున్నా..."

'ఆపండి' ఇకచాలు!"

"ఎందుకేండీ బాబూ అంత కోపం!" దగ్గరగా వచ్చి అతని ముక్కుని తన రెండు వేళ్ళు పట్టి చిన్నగా కుదుపుతుంది రాణి'

అలా కుదిపినప్పుడు కావాలని ఆమె యవ్వన నిమ్నోన్నతాలను అతనికి తాకించింది. అతను ఆమె భుజాలు పట్టుకుని పక్కగా తప్పించాడు. చిరుకోపంగా చూసింది ఆమె.

ఇదేనా నా గది!"

"ప్రస్తుతం ఇద్దరం వున్నాం గదా! మనగది అనకూడదూ!"

"వుండాల్సింది నేనొక్కణ్ణే గదా!"

"అభ్యంతరం లేకపోతే నేనూ తోడుంటాను."

"ఇంతకీ మీరూమెక్కడ!"

పైకి చూపించింది. మేడమీద అన్నట్లుగా!

కృష్ణారావుకి సరిపడే బట్టలకి ఫోన్ చేసి ఆర్డరిచ్చింది రాణి. సాయంకాలానికి బట్టలొచ్చేసాయి.

"ఇవన్నీ మీకే!" దగ్గరగా వచ్చి భుజాలు రాస్తూ, అంది—

"థాంక్సండీ! మీ మేడం చాలా మంచివారా?"

"మరి నేను!"

"మీరూ మంచివారే!"

"అబ్బ! చాలా థాంక్సండీ!" అంటూ అమాంతం వచ్చి అతని పెదవుల్ని గట్టిగా ముద్దుపెట్టుకుంది!"

విదిలించబోయాడు. ఆమె అతన్ని గట్టిగా తన చేతుల్తో చుట్టేసింది. ఊపిరి సలపనివ్వని లతా పరిష్వంగం.

బలవంతంగా బయట పడ్డాడు విదిలించుకుని! ఆమె వెల్లకిలా మంచం మీద పడిపోయింది అతని తోపుకి! మెల్లగా లేచి నించుంది.

"రాణీ! నన్ను నన్నుగా వుండనీ! దయచేసి నా జోలికి రాకు. నీకు కావాలంటే ఈ వూళ్ళో నిన్ను కావాలనుకునే వాళ్ళు చాలా మంది వుంటారు. ట్రై చెయ్!"

"అంటే నేను కామపిశాచిలా కనిపిస్తున్నానా మీ కంటికి!"

ఆమె పైట జారింది. ఉత్తుంగ తరంగాలు ఎగసిపడుతున్న ఆవేశం! రెచ్చగొట్టే యవ్వనజ్వాల!

"చెప్పండీ! నా మీద ఒట్టేసి చెప్పండి!"

ఒక చెయ్యి అతని నడుం మీద వేసి, అతని చేతిని తన తలమీద పెట్టుకుంటూ అంది. ఆమె వూపిరి అతని పెదవుల్ని స్పృశిస్తోంది. ఆమె అతనికి ఇంకా దగ్గరగా జరిగింది. యవ్వనాలు అతని గుండెలకి ఒరేసుకునేలా ప్రవర్తిస్తోంది.

"ప్లీజ్ రాణీ! నన్ను విసిగించకు! ఈ పద్ధతి నాకిష్టం లేదు!"

"మీరసలు మగవారేనా!" దూరంగా జరుగుతూ అంది!



"కాదనుకుని నన్నొదిలి పెడితే సంతోషిస్తాను."

"సర్లెండి!"

"చూడు రాణీ ఆకలిగా వుంది! కాస్త భోజనం ఏర్పా చూద్దూ!"

"ఆ ఆకలి లేకపోయినా, ఈ ఆకలికి తక్కువలేదు విసుక్కుంటూ తలుపులు తెరిచి బయటికి నడిచింది రాణీ!

ఈ ఆకలి చంపుకోలేకనే రాణీ ఆ ఆకలిని దూరం చేసుకున్నది మెల్లగా తనలో తనే అనుకున్నాడు కృష్ణారావు!

★★ ★★ ★★ ★★

"షాపింగ్‌కి వెడదామా!" రాణి ముస్తాబయి వచ్చి పక్కనే మం మీద కూర్చుంటూ అంది.

"నాకు పనేం లేదు మరి!"

"నాకు తోడుగా రారాదూ! నడవాలా ఏమన్నా కారుందిగా!"

ఇద్దరూ బజారుకెళ్ళారు. రాణి తనక్కావలసిన వస్తు కొనుక్కు రాత్రి తొమ్మిది గంటలయింది ఇద్దరూ ఇంటికి చేరేసరికి! దార్లో హోటల్లో భోంచేసి వచ్చారు. రూమ్‌లోకి చేరారు.

"ఈ చీర నాకు బాగుంటుందా చెప్పండి!"

"చాలా బాగుంటుంది!"

"అయితే కట్టుకుంటాను" చీర విప్పేస్తూ అంది రాణి.

"ఇక్కడేనా!"



"ఏం! మీ మీద నాకామాత్రం నమ్మకం వుంది లెండి! ఒక వేళ ఆ నమ్మకాన్ని మీరు వమ్ము చేసినా సంతోషంగా స్వీకరిస్తాం. సరేనా!"

ం బాడీ, లంగాతో నిలబడి కొత్త చీర నాణ్యం చూపిస్తూంది రాణి. ఓరకంట కృష్ణారావు పరిస్థితిని కనిపెడుతోంది. అతను అటుఇటు చూస్తూ అవస్థలు పడుతున్నాడు మంచం మీద కూర్చుని.

"మీకు ప్రవరాఖ్యుడు తెలుసా!" దగ్గరగా వచ్చి మోకాళ్ళ మీద కూర్చుంది.

"ఎందుకిప్పుడు!" దగ్గరగా వున్న ఆమె ఎత్తుగుండెల నించి చూపు మరల్చుకుంటూ అన్నాడు.

"అయినా మీకులాగే వుండేవాట్ట!" అతని మోహాన్ని తన వైపు తిప్పుకుంది.

అతను అక్కడి నుంచి లేచి హాల్లో కొచ్చేసాడు.

★★ ★★ ★★ ★★

అర్ధరాత్రి పన్నెండు గంటలవుతోంది. అప్పుడే నిద్ర పడుతోంది కృష్ణారావుకి. తలుపులు దడదడ బాదుతున్నారెవరో! లేచి వెళ్ళి తీసి చూసాడు. రాణి! లంగా, బాడీ మాత్రం వున్నాయి ఒంటిమీద. ఒగురుస్తోంది. సుడిగాలిలా వచ్చి అతన్ని చుట్టేసింది.

"ఏమయింది రాణీ! ఏం జరిగింది!"

"నా గదిలోకి ఎవరో వచ్చారు! నన్ను... నన్ను... ఆక్రమించాలనే ఎవరో వచ్చుంటారు. నాకు భయంగా వుంది. నేను ఇక్కడే పడుకుంటాను."

"ఇక్కడా! వద్దు రాణీ!"

"నోనో. నేను మీ దగ్గరే పడుకుంటాను. ప్లీజ్ వద్దనకండి."

"సర్లే. అలాకానీ!"

"రాణి తలుపులు వేసొచ్చింది. కృష్ణారావు తలగడ తీసుకుని నేల మీద పడుకోబోయాడు. రాణి వారించింది. కృష్ణారావు ఏదో ఆలోచించుకున్నట్లు తల ఆడించాడు. మంచం మీద పడుకున్నాడు. అతని పక్కనే రాణి! అరగంట గడిచింది. కృష్ణారావుకి నిద్ర పట్టటల్లేదు. రాణి అతని మీద ఒక కాలు, చెయ్యి వేసి, దగ్గరగా, మరీ దగ్గరగా పడుకుంది. నిద్ర పట్టేసింది. ఏం చేసినా నాయిష్టం!' అన్నట్లుంది ఆమె భంగిమ. లంగా మోకాళ్ళ పైవరకూ లేచిపోయింది. బాడీ హుక్కులు దాదాపు వూడిపోయాయి. అందమైన యవ్వనశోభ కృష్ణారావు శరీరానికి హత్తుకుంటోంది. కానీ కృష్ణారావు సార్థక నామధేయుడు కాలేదు. అందమైన ఆమె శరీరాన్ని అందంగా చూస్తూనే చాలా సేపు గడిపేశాడు, మెల్లగా నిద్రపట్టింది ఏ రాత్రో!

★★ ★★ ★★ ★★

హఠాత్తుగా మెలకువ వచ్చింది కృష్ణారావుకి. తన కాళ్ళని, పాదలని పట్టుకుని మెల్లగా రోదిస్తోంది రాణి. చటుక్కున పాదాలు వెనక్కి తీసుకోబోయాడు. వదల్లేదు రాణి. అలాగే లేచి కూర్చున్నాడు.

"ఏమిటిది రాణీ! ఏమయింది!"

"నన్ను క్షమించండి కృష్ణారావు గారూ!"

ఎప్పుడు లేచిందో చీరకూడా కట్టుకున్నట్టుంది. కృష్ణారావు ఓదార్చిన మీదట ఆమె తేరుకుని చెప్పడం ప్రారంభించింది.

రాణి అసలు వూరు రాజమండ్రి. వేశ్యావృత్తిలో వున్న ఆమెకి ఒకనాడు అరుంధతీదేవి ఏదో ప్రయాణంలో ఎదురు పడి తన దగ్గరకు నప్పించి తీసుకుని వచ్చింది. ఆదరించింది. అరుంధతీదేవి మగ వాళ్ళంటే మొదట్నించీ ద్వేషం. తన శరణాలయంలో ఆడవారికే ఉద్యోగులుగా నియమించింది. యువకులు తమక్కూడా ఉద్యోగా లివ్వాలని ఆందోళన చేస్తుంటే, ఒకరిద్దర్ని వాళ్ళని కూడా పిలవడం ప్రారంభించింది. కాని, క్యారెక్టర్ టెస్టంటూ, కాండిడేటుకి కూడా తెలియకుండా పెట్టేంది. అందుకు ఈ రాణిని వినియోగించేది. ఆ తర్వాత ఆ యువకుడికి వైద్య పరీక్ష జరిపి 'ఉద్యోగం లేదు పొమ్మ'నేది. అదేమని అడిగితే, 'మా శరణాలయంలో అంతా ఆడవాళ్ళే వుంటారు గదా! మరీ, శీలం, నిగ్రహశక్తి లేని మగవాడికి నేనెలా ఉద్యోగం ఇచ్చేది. వాళ్ళ బ్రతుకులేంగాను!' అని చెప్పి తప్పించుకునేది.

కాని రాణి వలలో పడకుండా నిగ్రహించుకున్న ఏకైనా పురుషుడు కృష్ణారావేను!... రాణి చెప్పినదంతా విని తృప్తిగా నిట్టూర్చాడు కృష్ణారావు.

★★ ★★ ★★ ★★

"చాలా సంతోషం కృష్ణారావు గారూ! మీరూ అందరిలాంటి మగవాళ్ళే అనుకున్నాను గాని, అనితర సాధ్యులనుకోలేదు. ఈ రోజే మీరు మా శరణాలయంలో ఉద్యోగస్థులవుతున్నారు. కంగ్రాట్స్!"

అరుంధతీదేవి గారు చెప్పడం ఆపి, అప్పాయింట్‌మెంట్ ఆర్డరు చేతికిచ్చారు.

"థాంక్సండీ! థాంక్యూ వేరీమచ్!" కృష్ణారావు కృతజ్ఞతగా అన్నాడు.

"ఈ రోజే మీరు శరణాలయంలో జాయిన్‌కండి!"

"అలాగే మేడం! వుంటామ! రాణీ! వుంటామ మరి!"

రాణి ఆరాధనగా చూసింది కృష్ణారావుని, అతను బయటకి వెదుతుండగా!

★★ ★★ ★★ ★★

కృష్ణారావు సంబర పడిపోతూ అన్నాడు.

"చెప్పానా ఉద్యోగం సాధిస్తానని! సాధించాను! ఉపాయం ఉండాలి గానీ ఊళ్ళేలొచ్చురా!"

"ఉపాయమా! ఏమిట్రా అది!"

"చెప్తా విను! నేను మీ అందరిలాంటివాడినే కదరా! ఎంత నిగ్రహించుకుందామన్నా ఒకోసారి సాధ్యం కాకపోవచ్చు. నువ్వు అరుంధతీదేవి పాలసీ గురించి చెప్పాక నాకు డౌటొచ్చింది. అయినా అక్కడ ఉద్యోగం సంపాదించాలి. ఆవిడ వారం రోజులు గదా మనకి క్యారెక్టర్ టెస్ట్ పెట్టేది. అందుకే ఇంటర్వ్యూకి రెండు రోజుల ముందే గవర్నమెంట్ హాస్పటల్‌కి వెళ్ళాను..."

"గవర్నమెంట్ హాస్పటల్‌కా' ఎందుకట!"

"విను మరి! అక్కడ వేసెక్టమీ చేయించుకున్నాను. వారందాకా ఎలాగూకుట్లు విప్పరు! ఆ వారం రోజులూ ఆరోగ్యం కోసం ఎంతైనా నిగ్రహించుకోక తప్పదు! ఆ తర్వాత ఉద్యోగం ఖాయం!

అయితే ఒకటిరా! ఈ వారం రోజుల్లో, మగవాడికి నిగ్రహం ఎంత అవసరమో నాకు బాగా తెలిసొచ్చిందిరా! అందులో ఎంతో తృప్తి వుంది. ఇకముందైనా ఆ శరణాలయంలో నేను నిగ్రహంగా పని చెయ్యగలననే ధైర్యం వచ్చింది నాకు!"

"అదేం పనిరా! వేసక్టమీ చేయించుకున్నావా!"

"ఎందుకురా బాధ! మనకే దిక్కులేని ఈ దశలో పిల్లలు కలిగారనే బాధొకటి! పుట్టించి బాధ పెట్టేకంటే పుట్టకుండా చేసుకోవడం నయమనిపించింది. పెళ్ళయాక నీ చెల్లాయితో ఒప్పించి ఏ అనాథా శరణాలయం నుంచో బిడ్డని తెచ్చి పెంచుకుంటాం! తప్పంటవా!"

"హారి పిడుగా! ఎంత ఎదిగిపోయావురా!"

రామ్మూర్తి కృష్ణారావుని కౌగిలించుకుని భుజం తడుతూ తృప్తిగా అన్నాడు.

# బీర్బల్ సమయస్ఫూర్తి

రాజుగారి సభలో తాన్‌సేన్ అనే అద్భుతమైన గాయకుండేవాడు. రాజు గారు ప్రతిరోజూ అతని కచేరి వినిగానీ నిద్రపోయేవాడు కాదు. తాన్‌సేన్‌కు జట్టుగా ఇంకొక అద్భుతమైన గాయకుడు కూడా వుండేవాడు. ఉన్నట్టుండి ఒకరోజు ఆ గాయకుడు విష ప్రయోగంతో మరణించాడు. తాన్‌సేన్ దురదృష్టవశాత్తూ అతనిపై ఆ హత్యానేరం మోపబడింది. ఏవో తప్పుడు సాక్ష్యాలు గిట్టనివారు చెప్పినవి తప్ప ఎట్టి ఋజువులూ లేవు తాన్‌సేన్ ఆ హత్య చేసాడనటానికి.

అయితే రాజుగారు ఆ తప్పుడు సాక్ష్యం విని అతనికి మరణశిక్ష విధించాడు. ఇంతలో సభలోకి బీర్బల్ ప్రవేశించాడు. విషయం తెలుసుకున్నాడు. భోరుభోరున ఏడుస్తున్న తాన్‌సేన్‌ని పలుకరించాడు. రాజుగారికి నమస్కరించాడు. 'మహారాజా! ఇతడిపై దయ వుంచి మీరు శిక్షను తగ్గించేలేరా?' అని వినయంగా ప్రశ్నించాడు.

"తోటి గాయకుడిని అమానుషంగా విషం పెట్టి చంపిన ఇతనికి అది సరియైన శిక్ష. అటువంటి మహా గాయకుడిని చంపి నేను జీవితంలో సగం ఆనందం కోల్పోయేలా చేసాడు. ఇతణ్ణి వెంటనే తీసుకెళ్ళి శిక్ష విధించండి" ఆజ్ఞాపించాడు రాజు.

"క్షమించండి మహారాజా! ఒక గాయకుడు మరణించడంతో మీ జీవితంలో సగం ఆనందం కోల్పోయాను అన్నారు. మిగిలిన ఈ మహా గాయకుడిని కూడా చెయ్యని నేరానికి శిక్షించి, శాశ్వతంగా కోల్పోతే మీరు మీ జీవితంలో పూర్తి ఆనందాన్ని కోల్పోతారేమో ఒక్కసారి ఆలోచించండి" అన్నాడు బీర్బల్. ఒక నిమిషం ఆలోచించిన రాజు తన తొందరపాటుకు తానే సిగ్గుపడ్డాడు. తాన్‌సేన్‌ను విడుదల చేయమని, హత్య విషయంలో పూర్తి విచారణ జరుపమని ఆజ్ఞాపించాడు. బీర్బల్ సమయస్ఫూర్తిని ప్రశంసించాడు. తన ప్రాణాన్ని కాపాడిన బీర్బల్‌కి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు మహా గాయకుడు తాన్‌సేన్.

— గొల్లపూడి శైలజ.

